# అభివృద్ధి చూసి బీఆర్‌ఎస్‌లో చేరికలు

- కాంగ్రెస్‌కు డిపాజిట్ కూడా గల్లంతు చేయాలి
- ఎన్నికలప్పుడు వచ్చే వ్యక్తి జగ్గారెడ్డి
- టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ చైర్మన్, నియోజక వర్గ ప్రచార ఇన్‌చార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్
- కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎర్రోళ్ల శ్రీనివాస్, టీఎస్ హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్



టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన సదాశివపేట యువకులు

సదాశివపేట, అక్టోబర్ 14: రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ చైర్మన్, నియోజవర్గ ప్రచార ఇన్‌చార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణానికి చెందిన 400 మంది యువకులు టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, టీఎస్ హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్ యువకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టాలన్నారు. ఎన్నికలప్పుడే వచ్చే వ్యక్తి ఎమ్మెల్యే జగ్గారెడ్డి అని, నియోజక వర్గ ప్రజలను కలువని వ్యక్తి రాష్ట్రం లో జగ్గారెడ్డి ఒక్కరే అన్నారు. బ్రోకర్ మాటలు, అబద్ధాలు చెప్పి బతికే వ్యక్తి జగ్గారెడ్డి అని అన్నారు. సంగారెడ్డికి మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల తెచ్చింది బీఆర్‌ఎస్ పార్టీ అని గుర్తు చేశారు. మంత్రి హరీశ్‌రావు, టీఎస్ హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్ కృషితో సంగారెడ్డి అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. హైదరాబాద్‌కు దీటుగా సంగారెడ్డి అభివృద్ధి చెందుతున్నదన్నారు. సంగారెడ్డి నియోజకవర్గం మరిం త అభివృద్ధి చెందాలంటే నిత్యం ప్రజల్లో ఉండే బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను ఆశీర్వదించాలని కోరారు.

**సేవకుడిగా పని చేస్తా: చింతా ప్రభాకర్**

తనకు ఈసారి అవకాశం ఇస్తే ఐదేళ్లు మీ సేవకుడిగా పని చేస్తానని టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్ స్పష్టం చేశారు. తన ఆరోగ్యం బాగా లేనప్పుడు ఎంతో మంది ప్రార్థనలు చేశారని, వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత తనపై ఉన్నదన్నారు. తెలంగాణ పథకాలు దేశానికి రోల్ మోడల్‌గా నిలిచాయన్నారు. ఈ ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను, నిత్యం ప్రజల్లో ఉండే తనను ఆశీర్వదించాలని చింతా ప్రభాకర్ కోరారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, కౌన్సిలర్లు , పిల్లోడి విశ్వనాథం, ప్రకాశ్, నసీర్, కో ఆప్షన్ సభ్యుడు కోడూరి అంజన్న, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సమష్టిగా పనిచేయాలి

### సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి శరత్

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 14: జిల్లాలో ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమష్టిగా, క్రియాశీలకంగా పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శరత్ కోరారు. ఎస్పీ చెన్నూరి రూపేశ్‌తో కలిసి శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో రిటర్నింగ్ అధికారులు, పోలీసు, ఎన్నికల విభాగం అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో అన్ని రకాల ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు, వారికి కేటాయించిన విధులు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం నియమించిన స్టాటిస్టిక్ సర్వేలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, వీడియో సర్వే లెన్స్ బృందాలు, వీడియో వీవింగ్ బృందాలు, ఎంసీసీ, వ్యయ నిర్వహణ, ఎంసీఎంసీ బృందాలు పకడ్బందీగా విధులు నిర్వర్తించాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో కావాల్సిన బందోబస్తు ఏర్పాట్లు, మోడల్ పోలింగ్ స్టేషన్లు, పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతుల కల్పన, రిసిప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ల ఏర్పాటుకు ప్రణాళిక తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, అదనపు ఎస్పీ అశోక్, డీఎస్పీ, డీఆర్వో, రిటర్నింగ్, పోలీసు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లో చేరికల జోరు

### వట్‌పల్లి మండలంలో కాంగ్రెస్‌కు గట్టి షాక్ - బీఆర్‌ఎస్‌లో కాంగ్రెస్ నేత ధన్వెందర్‌రావు చేరిక



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ధన్వెందర్‌రావు

అందోల్, అక్టోబర్ 14: వట్‌పల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ ధన్వెందర్‌రావు, ఆయన మేనల్లుడు బాపురావు శనివారం కాంగ్రెస్‌ను వీడి అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారితో పాటు దేవునూర్‌కు చెందిన మైనార్టీ నాయకుడు షరీఫ్ సైతం బీఆర్‌ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణకు సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ పార్టీనే శ్రీరామ రక్ష అన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌లో పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయన్నారు. పదేండ్ల కాలంలో తెలంగాణ అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించిందని, ఇదంతా సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైందని అన్నారు. కాంగ్రెస్– బీజేపీలకు ఓట్లు వేసే పరిస్థితిలో ప్రజలు లేరని, వారు ప్రజా నమ్మకాన్ని కోల్పోయారన్నారు. తెలంగాణలో ముచ్చటగా మూడోసారి గెలిచేది, బీఆర్‌ఎస్ సీఎం అయ్యేది కేసీఆరే అన్నారు. కార్యక్రమంలో మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ జైపాల్‌రెడ్డి, వట్‌పల్లి మండల రైతుబంధు అధ్యక్షుడు అశోక్‌గౌడ్, కో–ఆప్షన్ సభ్యుడు కుతుబొద్దీన్, మారుతిరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి శివాజీరావు, వార్డుసభ్యులు మహేందర్‌గౌడ్, ఆబేద్, ప్రకాశ్, నాయకులు మధు, కిషన్‌రావు, మారుతిరావు, మొయినోద్దీన్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రభుత్వంలోనే తండాల అభివృద్ధి

### - ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి



ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న మన్యానాయక్ తండా వాసులు

నారాయణఖేడ్, అక్టోబర్ 14: సీఎం కేసీఆర్ హయాంలోనే తండాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేశారని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నారాయణఖేడ్ మండలంలోని పలు తండాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో తండాలకు సరైన రోడ్లు లేక గిరిజనులు కాలినడకన వెళ్లాల్సిన దుస్థితి ఉండేదని, తెలంగాణ ఏర్పడి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కోట్లాది రూపాయలు వెచ్చించి నియోజకవర్గంలోని ప్రతి తండాకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించామన్నారు. నియోజకవర్గంలో ఒకేసారి 54 తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసి, తామే ప్రాతినిథ్యం వహించుకునే అవకాశం కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కిందన్నారు. విద్యుత్ సదుపాయం తండాల్లో పెద్ద సమస్యగా ఉండగా తండాలన్నింటికి త్రీ ఫేజ్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గిరిజనులు కిలోమీటర్లు నడిచి వెళ్లి నీటిని తెచ్చుకునే పరిస్థితిని మిషన్ భగీరథతో మార్చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఇంటింటికీ నల్లా నీటిని సరఫరా చేస్తున్నాన్నారు. నియోజకవర్గంలో ఎనిమిది గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయగా నాలుగు గిరిజనుల కోసం ఏర్పాటు చేశామన్నారు. మెరుగైన విద్య, నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. గిరిజనులను అక్కున చేర్చుకుని ఆదుకుంటున్న బీఆర్‌ఎస్‌కు మరోసారి పట్టం కట్టి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌కు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. మన్యానాయక్ తండాలో నిర్వహించిన భోగ్ భండార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్‌నాయక్, నర్సింహారెడ్డి, అంజాగౌడ్, మల్‌గొండ, మారుతీనాయక్, లక్ష్మణ్‌నాయక్, మన్యానాయక్, నిల్యానాయక్, సంగ్యానాయక్ పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్ పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## అభివృద్ధికి కేరాఫ్ బీఆర్‌ఎస్

### పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, అక్టోబర్14: అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కేరాఫ్ బీఆర్‌ఎస్ పార్టీ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం ఆర్సీపురం డివిజన్‌లోని పెయింటర్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. తమ సంపూర్ణ మద్దతు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికే అని వారు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్‌ఎస్ అని తెలిపారు. బీఆర్‌ఎస్ హయాంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమానికి మెచ్చి భారీగా పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రతిఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. పెయింటింగ్ వర్కర్స్ సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని, ఎన్నికల అనంతరం యూనియన్ కార్యకలాపాల కోసం సొంత భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రతిపక్షాలు ఎన్నికల సమయంలోనే కనిపిస్తాయని, కాంగ్రెస్, బీజేపీల మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దని అన్నారు. కార్యక్రమంలో అమీన్‌పూర్ వైస్ చైర్మన్ నర్సింహగౌడ్, గ్రంథాలయ డైరెక్టర్ కుమార్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ ఐలేశ్, సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్, డివిజన్ అధ్యక్షుడు గోవింద్, నాయకులు ఆదర్శ్‌రెడ్డి, బేకుయాదయ్య, రాకేశ్, కృష్ణకాంత్ పాల్గొన్నారు.

### ఫిర్యాదులకు సీ విజిల్ యాప్

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 14: ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులకు సీ విజిల్ యాప్ ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి శరత్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీల సమావేశాలు, సభలు, ర్యాలీలకు ముందస్తు అనుమతి తప్పనిసరన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ప్రజలు నేరుగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం, రిటర్నింగ్ అధికారి కార్యాలయం లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. సీ విజిల్ యాప్ ద్వారా ఫొటో, లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని స్పష్టం చేశారు. నమోదైన ఫిర్యాదులపై 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**BUSINESS OFFER**

★ప్రముఖ కంపెనీలో.. ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్‌గా నెలకు మీ పెట్టుబడిపై 10% డివిడెండ్, ప్రతిరోజు ఆదాయం, 24/7 any time బ్యాంక్ ద్వారా విత్ డ్రా. Free ట్రైనింగ్: 9392870811.
NT-318050-All

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

★Wanted Security Guards & Marketing Officers M/F at Sangareddy Sal: 25,000/-, Q: Degree, Age: 20 to 30 Yrs, Speak English & Hindi, Ph: 9490463421, 7972992966, 7093456901
NT-317971-All

★సిద్ధి వినాయక క్రియేటివ్ లాబ్స్ ప్రై.లి., జిల్లా/ మండలాల వారీగా పనిచేసేందుకు కోఆర్డినేటర్లు / కమ్యూనిటీ మేనేజర్స్ కావలెను. విద్యార్హత: టెన్త్ (పాస్/ ఫెయిల్), సాలరీ: రూ.15,000/– ఆపైన, ఆసక్తిగల వారు 7330552222 నెం.కు మీ రెజ్యూమ్స్‌ను వాట్సప్ చేయగలరు.
NT-318049-All

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం–16k to 18k ఏజెంట్ కమిషన్ 6k, Ph: 9640468899, 9640258899.
NT-310352-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657